టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 12
సంచిక : 106
పేజీలు : 3
ఆదివారం 09.11.2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

### హంతకులను పట్టుకోవడంలో..
# పోలీసుల వైఫల్యం
## డిప్యూటీ సీఎంభాధ్యత వహించేల్సిందే




- కుక్క చావు చావక తప్పదు
- ధ్వజమెత్తిన సిపిఎం నేతలు

**టి మీడియా,నవంబర్ 8,చింతకాని:**సిపిఎం సీనియర్ నేత చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సామినేని రామారావును చంపిన హంతకులను పట్టుకోవడంలో పోలీసులు వైఫల్యం ఉందని సిపిఎం నేతలు ధ్వజమెత్తారు సామినేని రామారావు సంతాపసభ శనివారం పాతర్లపాడు గ్రామంలో జరిగింది.ఈ సభకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు , సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం , సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ , సిపిఎం ఆంధ్రప్రదేశ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, తదితరులు కాంగ్రెస్ పార్టీ వారే తమ నేతను హత్య చేశారని ఆరోపణలు చేశారు .రామారావుది రాజకీయ హత్య కాదంటున్న పోలీస్ కమిషనర్ మరి హంతకులు ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు ఆయన రాజకీయ నాయకుడి లా మాట్లాడుతున్నాడు , కాంగ్రెస్ అంటే ప్రేమ ఉంటె కాకి చొక్కాలు వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరాలని హితవు పలికారు. చనిపోయిన రామారావు భార్య స్వయంగా పోలీసులకు ఫలానా ,ఫలానా వాళ్ళు తన భర్త హత్యకు కారణమని లిఖితపూర్వకంగా రాసి ఇస్తే వాటి మీద చర్యలు తీసుకోకుండా ఆమెను కుటుంబసభ్యులను వేధిస్తున్నారని ఇదెక్కడి న్యాయం భాదితులకు అండగా ఉండాల్సిన పోలీసులు కాంగ్రెస్ కు వత్తాసు పలకడం ఏమిటని నిలదీశారు. అవసరమైతే పోలీసుల తీరుపై ప్రవేటు కంప్లైంట్ వేస్తామని రామారావు కుమారుడు విజయ్ సభ ముఖంగా పోలీసులకు హెచ్చరికలు చేశారు. సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు మాట్లాడుతూ ,ఇది ముమ్మాటికీ రాజకీయ హత్యే ,ఇక్కడ రామారావు ఉండగా తమ ఆటలు సాగవని భావించిన ప్రత్యర్థులు ఆయన్ను అడ్డు తొలగించుకునేందుకు దారుణం గా హత్య చేశారని అన్నారు.కొంతమంది ఆగంతకులు గొంతు కోసి చంపడం అదికూడా తెల్లవారుతుండగా చంపాడమంటే అత్యంత ప్రణాళిక ప్రకారం జరిపారని అన్నారు..ఈ హత్యను పొలిట్ బ్యూరో కూడా ఖండించింది తెలిపారు ..మృదు స్వభావి శత్రువుతో సహితం మర్యాదగా మాట్లాడే రామారావు దుర్మార్గంగా పొట్టన పెట్టుకున్న దుండగులను పట్టుకోవడంలో పోలీసుల వైఫల్యంపై విమర్శలు చేశారు ..ప్రత్యర్థులు ఏ రాజకీయ కక్షతో హత్య చేశారో, అదే రాజకీయ కక్షతో దెబ్బకొట్టాలని రాఘవులు పిలుపు నిచ్చారు ..రాష్ట్రంలో హెూమ్ శాఖ కూడా సీఎం రేవంత్ రెడ్డి వద్దనే ఉందని, ఇక భట్టి డిప్యూటీ సీఎం గా ఉన్నారని ఇదే జిల్లాకు చెందిన పొంగులేటి కోటరీలో సభ్యుడుగా ఉన్నారని ధ్వజమెత్తారు హత్య జరిగి 9 రోజులు గడుస్తున్నా చెప్పలేని దద్దమ్మ ప్రభుత్వమా ఇది అని ఆగ్రహం వ్యక్తం చేశారు ..భట్టి విక్రమార్క అదే రోజు హత్యను ఖండిస్తూ ప్రకటన చేశారు హంతకులను పెట్టుకోకుండా ప్రకటనలు చేస్తే ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. ప్రజల కోసం పనిచేసే వాళ్ళు కమ్యూనిస్టులు అయితే దోచుకునే వాళ్ళు కాంగ్రెస్ వాళ్ళు అని మనం వాళ్ళను ప్రజల్లోనే ఎండగట్టాలని అన్నారు.సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవి కుమార్ ,పాలడుగు భాస్కర్ ,సిపిఎం ఖమ్మం ,కొత్తగూడెం జిల్లా కార్యదర్శులు నున్న నాగేశ్వరావు , మచ్చా వెంకటేశ్వర్లు , సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు , సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిజమ్ముల జితేందర్ రెడ్డి ,న్యూడెమోక్రసీ నాయకులు మధు సిపిఎం నాయకులు,పి.సోమయ్య , బుగ్గవీటి సరళ , రామారావు సతీమణి సామ్రాజ్యం ,కూతురు , కోడలు , సిపిఎం జిల్లా నాయకులు కళ్యాణం వెంకటేశ్వరరావు , విక్రమ్ , కనకయ్య , కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు సభకు సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మదుపల్లి గోపాల్ రావు అధ్యక్షత వహించారు .

## లాటరీ.. పంట పండింది

- ఏకంగా రూ.240 కోట్లువరించింది
- ఖమ్మం జిల్లా వాసి అదృష్టం



**టీ మీడియా ,నవంబర్ 8,వేంసూరు (ఖమ్మం ):**ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన యువకునికి లాటరీ అదృష్టాన్ని తెచ్చిపెట్టింది. ఒక్కసారిగా అతను సెలబ్రిటీ అయిపోయాడు. చిన్నప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత చదువులు పూర్తి చేసి.. ఉపాధి నిమిత్తం విదేశాలకు వెల్లిన ఆ యువకునికి అదృష్టం లాటరీ రూపంలో వరించింది. తన అమ్మ పుట్టిన తేదీ 11 సంఖ్యతో లాటరీ టికెట్ కొన్నాడు. ఆ అదృష్ట సంఖ్య 11 అతని జీవితాన్నే మార్చేసింది. ఏకంగా 240 కోట్ల రూపాయలు లాటరీ తగిలింది. ఏది ఏమైనా అదృష్టం అంటే ఇలా ఉండాలి అని ఆ ఊరి జనాలు చెప్పుకుంటున్నారు. తమ ఊరి వాడికి అబుదాబిలో 240 కోట్లు లాటరీ తగిలిందంటే.. మామూలు అదృష్టం కాదని.. తమకు గర్వంగా ఉందని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు ఈ వార్త తెలుగు రాష్ట్రాల్లో వైరల్ అవుతుంది. ఒక్క లాటరీ టికెట్ సామాన్య యువకుడి జీవితాన్నే మార్చేసింది.వివరాల్లోకి వెళ్తే.. ఖమ్మం జిల్లా వేంసూరు మండలం భీమవరం గ్రామం పేరు ఇప్పుడు మారుమోగిపోతుంది. భీమవరం గ్రామానికి చెందిన గొల్ల అనిల్ కుమార్ అనే యువకుడు అబుదాబి దేశంలో ఏడాదిన్నరగా సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. అయితే అక్కడ తన స్నేహితుల సూచనల మేరకు లాటరీ టికెట్ కొనుగోలు చేశాడు. తమ అమ్మ భూలక్ష్మి పుట్టిన తేదీ 11వ తేదీ కావడంతో.. దాన్నే లక్కీ నంబర్‌గా భావించి లాటరీ టికెట్ కొనుగోలు చేశాడు. ఆ సంఖ్య అతనికి కలిసొచ్చింది. ఏకంగా అదృష్టం కలిసి వచ్చి 240 కోట్ల లాటరీ తగిలింది. తన కుమారుడికి లాటరీ టికెట్ ద్వారా కోట్ల రూపాయలు వచ్చాయంటే తల్లిదండ్రులు నమ్మలేకపోతున్నారు. ఆ దేవుడే తమకు ఈ మేలు చేశాడనిఆనందపడుతున్నారు.

### మరో ఆర్టీసీ బస్సును
## ఢీకొన్న టిప్పర్

**టీ మీడియా ,నవంబర్ 8,వేంసూరు :**
తెలుగు రాష్ట్రాల్లో బస్సు ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయి. తాజాగా, ఖమ్మం జిల్లాలో మరోసారి ఆర్టీసీ బస్సును టిప్పర్ లారీ ఢీకొనడంతో రహదారి భద్రతపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. వేంసూరు మండలం మర్లపాడు సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. మరోసారి ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీకొనడం ఇది రెండవసారి కావడంతో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల అమలుపై తీవ్ర ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ ప్రమాదంలో బస్సులోని ఇద్దరు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. అయితే, అదృష్టవశాత్తూ తృటిలో పెను ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు.సత్తుపల్లి డిపో బస్సు భీమవరం టు తిరువూరు వెళుతుండగా మర్లపాడు రింగ్ సెంటర్లో సత్తుపల్లి టు విజయవాడ వెళ్తున్న లారీ బస్సుని ఢీకొట్టడం జరిగింది ప్రమాదవశాత్తు ఎవరికి కూడా ఎటువంటి ప్రాణ నష్టం లేదు బస్సులో ప్రయాణికులు తక్కువ ఉండటం వల్ల అందులో ఉన్న నలుగురు ఎవ రికి ఎటువంటి ప్రాణ నష్టం లేదు డ్రైవర్ కి చిన్నచిన్న ఫ్యాక్చర్స్ అయినవి.





## 48 గంటల్లో గన్ని సంచుల సరఫరా

- అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి



**టీ మీడియా ,నవంబర్ 8,ఖమ్మం:**ధాన్యం కొనుగోలుకు అవసరమైన మేర గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, ప్రతిపాదనలు పంపిన 48 గంటల లోపు కొనుగోలు కేంద్రాలకు గన్ని సంచులు సరఫరా చేస్తున్నామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ -2025 ధాన్యం కొనుగోలుకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టడం జరిగిందని అన్నారు. ధాన్యం కొనుగోలు అవసరాలకు మాత్రమే గన్ని సంచులు అందించడం జరుగుతుందని, రైతుల ఇంటి వద్దకు గన్ని సంచులు ఇవ్వవద్దని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇప్పటివరకు 9 లక్షల 71 వేల 500 గన్ని సంచులు పంపిణీ చేశామని అన్నారు. గన్ని సంచుల కోసం కొనుగోలు కేంద్రాలు ఇండెంట్ పెట్టిన 48 గంటల లోగా సరఫరా చేస్తున్నామని, గన్ని సంచులకు జిల్లాలో ఎక్కడా కొరత లేదని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యాప్రధాత గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు

## -విద్యార్థుల సమక్షంలో సంబురాలు

**టీ మీడియా ,నవంబర్ 8,ఖమ్మం:** అక్షరానికి అక్షర రూపం ఇచ్చిన ప్రముఖ విద్యావేత్త గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు శనివారం యస్.బి.ఐ.టి కళాశాల ప్రాంగణంలో విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఖమ్మంలో విద్యా సంస్థలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన ఇంజనీరింగ్ విద్యను దగ్గర చేసి ఎందరి జీవితాలనో తీర్చి దిద్దారని కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు, అధ్యాపకులు కొనియాడారు. కేవలం విద్య మాత్రమే సామాన్యుల జీవితాలను మార్చగలదని నమ్మి ఒక సాధారణ అధ్యాపకునిగా తన ప్రస్థానాన్ని ఆరంభించి ఎన్నో అవరోధాలను, ఇబ్బందులను అధిగమించి జూనియర్, డిగ్రీ కళాశాలలను స్థాపించడం జరిగిందని కృష్ణ తెలిపారు. వ్యవస్థాపక భాగస్వామిగా స్వర్ణభారతి ఇంజనీరింగ్ కళాశాలను 2003 సంవత్సరంలో ఆరంభించినపుడు భారత స్వర్ణోత్సవాల





సందర్భంగా కళాశాల పేరు స్వర్ణభారతి ఇంజనీరింగ్ కళాశాలగా నామకరణం చేయడం జరిగిందని, 2019లో యస్.బి.ఐ.టి, చైర్మన్ గా పూర్తి భాద్యతలు చేపట్టిన తరువాత, ప్రణాళిక బద్ధమైన కార్యాచరణతో 100 శాతం అడ్మిషన్స్ సాధించడమే కాకుండా ప్రతిష్టాత్మక యు.జి.సి. అటానమస్ తో పాటు న్యాక్ ఏం గ్రేడ్ సాధించి ఖమ్మం జిల్లాకే తలమానికంగా చేసారని తెలిపారు. తన నమ్మకాన్ని ఏమాత్రం ఒమ్ము చేయకుండా తమ విద్యార్థులు వివిధ శాఖలలో, హోదాలలో స్థిరపడటం తనకు ఆనందాన్ని ఇస్తుందని వారు తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు ప్రయోజకులై ఉన్నత స్థాయిలో ఎదిగిన ప్రతి రోజు తనకొక వేడుకేనని కృష్ణ అభిప్రాయపడ్డారు.కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ నేర్పించిన క్రమశిక్షణ మన భవిష్యత్తుకు ఒక దిక్సుచిలా ఉపయోగపడు తుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి. ధాత్రి తెలిపారు. క్రమశిక్షణ కలిగిన జీవితమే విలువైన జీవితమని వారు అభిప్రాయ పడ్డారు.కష్టపడ్డ వారికి విజయం చేరువవు తుందనటానికి చైర్మన్ కృష్ణ ఒక ఉదాహరణ అని వారు తెలిపారు.ఈ సందర్భం గా విద్యార్థులు, అధ్యాపకులు, హెచ్.ఒ. డి.లు, డైరెక్టర్ల సమక్షంలో గుండాల కృష్ణ కేక్ కట్ చేసి తన ఆనందాన్ని పంచు కున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్రబాబు పాల్గొన్నారు.

# టీవీఎస్ కంపెనీకి రూ.60 వేల జరిమానా

- సమస్యపై పట్టించుకోని షోరూం నిర్వాహకులు
- పోరాడి వినియోదారుని విజయం

**టీ మీడియా ,నవంబర్ 8,ఖమ్మం:**



మార్కెట్లోవినియోగదారులకు అనేక రూపాల్లో జరిగే నష్టాలు, మోసాలపై పట్టుదలతో పోరాడితే విజయం సాధించవచ్చని నిరూపించాడు ఖమ్మం నగరానికి చెందిన ఓ యువకుడు. ఈ ఫలితంగా ప్రముఖ టీవీఎస్ కంపెనీకి వినియోగదారుల కమిషన్ రూ. 60 వేల అపరాధ రుసుమును విధించింది. వినియోగ దారుడు ఎదుర్కొన్న మానసిన ఇబ్బందికి, వెచ్చించిన ఖర్చును కూడా లెక్కకట్టి అపరాధ రుసుముకు జోడించడం విశేషం. ఈ మేరకు ఖమ్మం జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఇంచార్జ్ చైర్మన్ వడ్లమాని లలిత, సభ్యురాలు మాధవి లత తీర్పునిచ్చారు. కేసు పూర్వాపరాల్లోకి వెళితే... ఈ బండిని అక్షరాలా 2,65,234లను వెచ్చించి కొనుగోలు చేశాడు. అయితే వాహనం కొంతకాలం పాటు బాగానే నడిచింది. ఆ తర్వాత సమస్యలు మొదల య్యాయి. వాహనం నడుపుతుండగా ఇంజిన్ బాగా వేడెక్కడంతో పాటు ప్రయాణం మధ్యలో అకస్మాత్తుగా ఆగుతూ ఉండేది. ఇలా అనేక సార్లు మొరాయించడంతో ఆ విద్యార్థి షోరూం నిర్వాహకులను ఆశ్రయించాడు. కొనుగోలు చేసిన టీవీఎస్ అపాచీ వాహనం సరైన రీతిలో ఉండేలా అవసరమైన వాహన పరికరాలు ఉచితంగా అందజేయాలని కమీషన్ కంపెనీని ఆదేశించింది. అలాగే రూ.50 వేల అపరాధ రుసుమును విధించింది. అంతటితో ఆగకుండా ఫిర్యాదుదారుడు ఇన్నేళ్లు ఎదుర్కొన్న మానసిక వేదనతో పాటు ఖర్చులను సైతం కమిషన్ పరిగణలోకి తీసుకుంది. ఇందుకు మరో పదివేల రూపాయల మొత్తాన్ని 45 రోజుల వ్యవధిలో చెల్లించవలసిందిగా ఖమ్మం జిల్లా వినియోగదారుల కమిషన్ తీర్పునిచ్చింది.

### క్యాప్షన్లతో మోసం

ప్రయాణం మధ్యలో ఆగిపోతుండటంతో అయిన ఖర్చులను చెల్లించవలసిందిగా సదరు ద్విచక్ర వాహన కంపెనీని వినియోగదారుడు ఆశ్రయించగా వాహనాలు ఇలా వేడి రావటం మామూలేనని నిర్వాహకులు నిరాకరించారని ఖమ్మం జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ కు ఫిర్యాదుదారు తరపు న్యాయవాదులు వెల్లంపల్లి నరేంద్ర స్వరూప్, కొలికొండ శరత్ బాబు కమీషన్ ఎదుట నివేదించారు.



మంత్రి పొంగులేటి కార్యాలయంలో...

# సీఎం జన్మదిన వేడుకలు

**టీ మీడియా ,నవంబర్ 8,ఖమ్మం :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఇతర నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ..... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన వేగం పెరిగిందన్నారు. ప్రజల అవసరాలకే ప్రాధాన్యత ఇచ్చే విధానంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు, ఖమ్మంతో పాటు జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి క్రీడా పోటీలు

**టి మీడియా,నవంబర్ 8,వైరా:** 11వ జోనల్ స్థాయి క్రీడా పోటీలు ఖమ్మం జిల్లా వైరాలో గల టిజిఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాల (బాలికలు)లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా ప్రారంభోత్సవ వేడుకకు జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.అనంతరం అండర్-14, 17, 19 విభాగాల్లో గెలిచిన విజేతలకు, రన్నరప్స్‌కు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రిన్సిపాల్, ఫిజికల్ డైరెక్టర్, పిఈటిలు, స్కూల్ టీమ్ కృషిని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మల్టీ జోనల్ అధికారి కె.అలివేలు, డిసిఓ ఎం.రాజ్యలక్ష్మీ, స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సమత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

**టి మీడియా,నవంబర్ 8, మధిర :** అధికారుల కన్నుగప్పి అక్రమార్కులు యధేచ్ఛగా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మధిర మండలం నక్కల గరుబు (బుచ్చిరెడ్డిపాలెం) గ్రామ సమీపంలో గల వైరా నది నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను రవాణా దారులు అక్రమంగా తరలిస్తున్నారు. శుక్రవారం రాత్రి 9 ట్రాక్టర్లు ఇసుకను తరలించేందుకు మున్నేరు వద్దకు చేరుకున్నాయి. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు ట్రాక్టర్లను అడ్డుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇసుక ర్యాంప్ వద్దకు స్థానిక రూరల్ ఎస్ఐ లక్ష్మీ భార్గవి తన సిబ్బందితో చేరుకున్నారు. ఇసుక అక్రమ రవాణాదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాత్రి వేళలో ఇసుక రవాణా చేయడానికి అనుమతి లేని ట్రాక్టర్లను ఎస్ఐ స్వాధీనంలోకి తీసుకుని తాసీల్దార్ కార్యాలయానికి తరలించారు.





# సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**టీ మీడియా ,నవంబర్ 8,కూసుమంచి :** కూసుమంచిలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.... ఇళ్లులేని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు సహాయం, యువతకు ఉపాధి అవకాశాలు ఇవన్నీ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పుల సంకేతాలని పేర్కొన్నారు. పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే సంక్షేమ పాలన రాష్ట్రంలో అమలవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులుపాల్గొన్నారు.

# స్టేట్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఇనుగుర్తి బాలిక

## -అభినందించినఎం.ఇ.వో



**టిమీడియా, నవంబర్ 8,ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాల కు చెందిన బండారి నిహారిక రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికై జగిత్యాల జిల్లాలో జరుగుతున్న స్టేట్ పోటీల లో ఆడడానికి వెళ్ళింది.స్థానిక ఫిజికల్ డైరెక్టర్ తాల్ల ప్రణయ్ నేతృత్వంలో సాఫ్ట్ బాల్ శిక్షణ పొందింది. ఇటీవల మహబూబాబాద్ లో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో అసాధారణ ప్రతిభ కనబరచి రాష్ట్ర పోటీలకు ఎంపికైంది.దీంతో ఎంఈఓ,ఆ పాఠశాల హెచ్ఎం జంగా రూపా రాణి,టీచర్స్ బృందం నిహారికను,పిడి ప్రణయ్ ను అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రణయ్ నిరంతరం విద్యార్థినీ, విద్యార్థులకు ఆసక్తిగల క్రీడలలో ప్రోత్సహిస్తూ పలు పోటీలలో రాణింప చేస్తున్నారని ప్రశంసించారు.

# భద్రాద్రి ఆసుపత్రులు భేష్

## -ఏజెన్సీ ప్రాంతమైన సేవలు అద్భుతం

## -సి ఆర్ ఎం- జాతీయ బృందం కితాబు




**టి మీడియా,నవంబర్ 8,భద్రాచలం:** జిల్లాలో వైద్య సేవలు, ప్రమాణాలు పరిశీలించడాని వచ్చిన సి ఆర్ ఎం ( కామన్ రివ్యూ మిషన్) బృంద సభ్యులు దాక్టర్ జి బి సింగ్ రాష్ట్ర స్థాయి లో నిన్న ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక లో జిల్లాలో తాము పరిశీలించిన ఇల్లందు, భద్రాచలం ఆసుపత్రుల సేవలపై ప్రత్యేక ప్రస్తావన తెచ్చారు .మారుమూల ప్రాంతాల్లో సైతం స్పెషలిస్ట్ వైద్య సేవలు అద్భుతంగా అందుతున్నాయని, మంచి ప్రమాణాలు సైతం పాటిస్తూ నాణ్యమైన వైద్యం అందిస్తున్నారని కొనియాడారు . అన్ని స్థాయిలలో సిబ్బంది సైతం ఎంతో శ్రద్ధ,అంకిత భావంతో తో సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఆసుపత్రులలో అన్ని వార్డుల ను క్షుణ్ణం గా పరిశీలించినప్పుడు చాలా మంది రోగులతో తాము మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నామని , వైద్య సేవల పై అందరూ చాలా సంతృప్తిగా ఉన్నారని అన్నారు. ఆసుపత్రులు లో వార్డులు, ఆపరేషన్ థియేటర్ , లేబర్ రూమ్ లు చాలా బాగా నిర్వహిస్తున్నారని,సానిటేషన్ కూడా బాగుందని కితాబిచ్చారు.జిల్లాలోని డయలిసిస్ సేవలు కూడా చాలా బాగున్నాయని అన్ని సెంటర్స్ లో అన్ని బెడ్స్ నిండి ఉన్నాయన్నా సంగతి తాము గమనించామని తెలిపారు.ఇల్లందు ఆసుపత్రి లో భవన స్థలం తక్కువ ఉన్నప్పటికీ సేవలు స్థాయికి మించి చేస్తున్నారని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో సైతం రేడియాలజిస్ట్ ,మత్తు వైద్యులు , ఇతర స్పెషలిస్ట్ వైద్యులు సరిపడా స్థాయిలో ఉండడం , టిఫా స్కాన్ సేవలు సైతం ఉండడం విశేషం అని తెలిపారు. భద్రాచలం ఆసుపత్రి జిల్లాకే గర్వకారణం అని, 200 పడకలతో ఐసీయూ,ఎస్ ఎన్ సి యు , ఎన్ ఆర్ సి , ఆపరేషన్ థియేటర్ సేవలు అద్భుతంగా ,ఆదర్శంగా ఉన్నాయన్నారు.తీవ్ర స్థాయిలో సిబ్బంది కొరత ఉన్న వాటిని అధిగమించి అక్కడ ఉన్న సిబ్బంది ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని కితాబిచ్చారు.సిబ్బంది కొరత తీరితే మరింత సేవలను అందించే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అన్ని స్థాయిలో ఆసుపత్రిలో ప్రమాణాల విషయం లో నిరంతరంగా శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని సూచించారు. ఆసుపత్రులలో మౌలిక వసతులు , సీ ఎస్ ఆర్ నిధుల వినియోగం మరియు ఇతర విషయాలలో జిల్లా కలెక్టర్ మద్దతు, ప్రోత్సాహం బాగుందని వారు తెలిపారు. ఈ సమావేశం లో సి ఆర్ ఎం సభ్యులతో పాటు రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ కమీషనర్ సంగీత సత్యనారాయణ, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ కుమార్,డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్, భద్రాద్రి జిల్లా డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు,డీఎంహెచ్ ఓ డాక్టర్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



## వస్రాం కుటుంబానికి బెల్ మేనేజర్ పరామర్శ

**టీ మీడియా, నవంబర్ 8, సింగరేణి (కారేపల్లి) :** కారేపల్లి మండలం భల్లునగర్‌తండాలో రైతు బానోత్ వస్రాం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బెల్ కంపెనీ మేనేజర్ గుగులోత్ రవి, అసిస్టెంట్ ఇంజనీర్ రాధ లు శనివారం రైతు కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ పెద్ద దూరం అవ్వటం విచారకరమని కుటుంబ సభ్యులను ఓదార్చారు. వస్రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



## కారేపల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుక

**టీ మీడియా, నవంబర్ 08, సింగరేణి (కారేపల్లి) :** సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం కారేపల్లిలో ఘనంగా నిర్వహించారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ఆదేశాలతో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. సినిమా హాల్ సెంటర్‌లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ను కేసీఆర్ నిరంకుశ పాలన నుండి ప్రజాపాలన తీసుకవచ్చిన రేవంత్‌రెడ్డి ప్రజారంజక పాలనతో దూసుకవెళ్తున్నాడన్నారు. మహిళలకు ఉచిత బస్, పేదలకు తెల్లరేషన్ కార్డులు, రుణమాఫీ, రైతు భరోసా పెంపు, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత విద్యుత్, యువతకు ఉద్యోగాలు కల్పించారన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాముఖ్యత ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొలగాని శ్రీనివాస్, సురేందర్‌మనియార్, ఎండీ.యాకూబ్ అలీ, మజీద్‌పాషా, మాజీ సర్పంచ్‌లు గుగులోత్ పద్మామంగ్యా, కుర్సం సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుగులోత్ హర్షనాయక్, గుగులోత్ రాజేష్ నాయక్, ఆత్మ కమిటీ డైరెక్టర్ లావుడ్యా రాజ్ కుమార్, మండల నాయకులు షఫీ, తాజుద్దీన్, తొగరు శ్రీను, వీరన్న, సక్రు, ధోని, కళ్యాణ్, మహేష్, ప్రసాద్, బాలు, రాంబాబు, రాంకీ తదితరులు పాల్గొన్నారు.




## మాస్ లైన్ ఆధ్వర్యంలో... అమరవీరుల సంస్మరణ సభ

**టీ మీడియా, నవంబర్ 08, సింగరేణి(కారేపల్లి) :** సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ ఆధ్వర్యంలో శనివారం కారేపల్లి మండలం పోలంపల్లి, చిన్నమడెంపల్లి గ్రామాల్లో అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించారు. ఈ సభలలో మాస్ లైన్ ఖమ్మం డివిజన్ నాయకులు గుగులోత్ తేజానాయక్ మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి పోరాటంలో వీర మరణం పొందిన అమరులకు మరణం లేదని, విప్లవ ఉద్యమం లో వారు జీవించి ఉంటారన్నారు. అందరికి సమాన అవకాశాలు ఉండే నూతన సమాజం నిర్మాణం కోసం ఎందరో వీరులు తమ అమూల్యమైన ప్రాణాలు ఇచ్చారన్నారు. పాలక ప్రభుత్వాలు ఎన్‌కౌంటర్ పేరుతో హత్యలు చేస్తున్నాయని విమర్శించారు. మూల సమస్యకు పరిష్కారం చూపకుండా ఎన్‌కౌంటర్ పేరుతో హత్యలు చేసి ఉద్యమాలని ఆపలేరన్నారు. ఈ కార్యక్రమం అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు రావుల నాగేశ్వరావు, తాటి పాపారావు, రైతు సంఘం మండల అధ్యక్షుడు పుల్లకాని సత్తిరెడ్డి. టీయుసీఐ కారేపల్లి. కామేపల్లి మండల కార్యదర్శి ధరావత్ సక్రు నాయక్, నాయకులు ఈసం ఎర్రయ్య, చీమల కృష్ణ, ఎట్టి భద్రమ్మ, కొర్స అనంత రాములు, నాగమణి పద్మ, ఈసాల జంపన్న, ఈసాల బక్కయ్య, మోకాళ్ళ రాంబాబు, జిగట బాల కృష్ణ, ఈసాల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తుమ్మల కార్యాలయంలో ...

## రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





**టి మీడియా,నవంబర్ 8, ఖమ్మం :** రాష్ట్ర రథసారథి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆరాధ్య దైవం ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు క్యాంపు కార్యాలయంలో తుమ్మల యుగంధర్ ముఖ్యతిధి గా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు తదనంతరం ఐ య న్ టి యు సి సత్యసాయి వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు , బ్రేడ్ ,కూరగాయలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తుమ్మల యుగంధర్ గారి తో పాటు మార్కెట్ ఛైర్మెన్ హనుమంతరావు , ఐ య న్ టి యు సి అధ్యక్షులు కొత్త సీతారాములు ,నాగండ్ల దీపక్ చౌదరి , మిక్కిలినేని నరేంద్ర చౌదరి , నారాల నరేష్ మోహన్ నాయుడు , ఫసల్ , కెంబసర్తి నాగేశ్వరరావు గారు, దీప్ల నాయక్ , దేవ్ సింగ్ , బాణాల లక్ష్మణ్ , కార్పొరేటర్లు రాపర్తి శరత్ , మందడపు మనోహర్ , అష్రీఫ్ మహమ్మద్ ,కోటి ,బోజెడ్ల సత్యనారాయణ , పుల్లారావు నాళం సతీష్ , ధనాల రమణ ,బొమ్మ ఉదయ్ , కుక్కల మహేష్ , నాయుడు , ఐ య న్ టి యు సి జిల్లా కార్యదర్శి పోతగాని రమణ కుమార్, మహిళా కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూతురు కళ్యాణం

-హాజరైన మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు.



**టి మీడియా,నవంబర్ 8 నెల్లికుదురు/ఇనుగుర్తి:** మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సీతా మహాలక్ష్మి దంపతుల కూతురు తేజస్వి కళ్యాణం తేజనాయక్ తో హైదరాబాదు లోని ఎస్ ఎన్ ఆర్ గ్రాండ్ లో శనివారం ఘనంగా జరిగింది. నెల్లికుదురు, ఇనుగుర్తి మండలాలకు చెందిన పలువురు నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకకు హాజరైన వారిలో మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ లు మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు వివిధ హోదాల నాయకులు, చిన్ననాగారం నుంచి మద్దెల సుధాకర్,చెడుపాక యాకూబ్, కసిర బోయిన విజయ్ యాదవ్, మునిగంటి కుమార్,బైరు భద్రయ్య తదితరులు ఉన్నారు.

## వానరం'ను ఖననం చేసిన విలేఖరి

**టి మీడియా, నవంబర్ 8. ఇనుగుర్తి:**



అస్వస్థతకు గురై కన్నుమూసిన వానరంను విలేఖరి గుర్తించి ఖననం చేసిన ఘటన మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. గ్రామాల్లో ఏదో జంతువు చనిపోయి ఉంటే దానిని అలాగే వదిలేసి ఎవరి పని వారు చేసుకుంటారు. ఆయా గ్రామాలలోని పారిశుద్ధ్య కార్మికులు తీసివేసేంత వరకు కళేబరం అక్కడే ఉంటుంది. ఇనుగుర్తి పిహెచ్సి వద్ద అస్వస్థకు గురై వానరం మృతి చెంది ఉన్న ఘటన ఓ దినపత్రిక విలేఖరి ఎలమార్తి ప్రభాకర్ కంటపడింది. కళేబరాన్ని తీసుకువచ్చి గుంతలో పెట్టి పూడ్చివేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.

## సమ్మెకు వెనుకాడబోం

-జీఎం కార్యాలయం ఎదుట భారీ ధర్నా





**టి మీడియా,నవంబర్ 8, రామవరం :** కమిటీల పేరుతో సింగరేణి యాజమాన్యం కాలయాపన చేయవద్దని, కార్మిక సమస్యలు పరిష్కారం కాకపోతే సమ్మెకు సైతం వెనుకాడబోమని ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య అన్నారు. శనివారం కొత్తగూడెం ఏరియాలో జిఎం కార్యాలయం ఎదుట భారీ ఎత్తున ధర్నా, ముట్టడి కార్యక్రమాన్ని బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం జీఎం షాలెం రాజుకు మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి మల్లికార్జున్‌రావు మాట్లాడుతూ.. ముఖ్యంగా మెడికల్ బోర్డు 6 నెలల నుండి నిర్వహించకపోవడం వల్ల కార్మికులు అనారోగ్య కారణాల వల్ల ఉద్యోగం చేయలేక పోవడంతో ఆర్థికంగా కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయన్నారు. సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘంతో చర్చించకుండా విడుదల చేసిన 150 మస్టర్ల సర్క్యులర్‌ని వెంటనే రద్దు చేయాలన్నారు. అదేవిధంగా సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే సమ్మెకు సైతం వెనుకాడబోమని యాజమాన్యాన్ని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, సహాయ కార్యదర్శి గట్టయ్య, ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్, ఎస్. నాగేశ్వరరావు, క్రిస్టోఫర్, గుమ్మడి, కార్మికులు పాల్గొన్నారు.

అక్రమ సంబంధం కోసం

## హత్య...?

**టీ మీడియా, నవంబర్ 8, ఖమ్మం రూరల్:** అక్రమ సంబంధం కోసం ఓ వ్యక్తిని అతికిరాతికంగా చంపి ఎన్ఎస్పీ కాలువలో పడేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏదులాపురం మున్సిపాలిటీ ముత్తగూడెం గ్రామంలో శ్రీనివాసరావు ఖమ్మం నగరంలో ఓ స్వీట్ షాపులో గుమాస్తాగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. భార్యతో తన అక్రమ సంబంధానికి అడ్డొస్తున్నాడనే నేపథ్యంలోనే శ్రీనివాసరావును హత్య చేసినట్లు తెలుస్తుంది. ఈ నెల 6న సాయంత్రం డ్యూటీ నుంచి ఇంటికి వచ్చే క్రమంలో ముగ్గురు వ్యక్తులు శ్రీనివాసరావును చంపి కాలువలో వేసినట్లు తెలిసింది. చెప్పులు, బట్టలు కాలువ వద్ద ఉండడంతో పోలీసులు, స్థానికులు గాలింపు చర్యలు చేపట్టారు. బాడీ ఎన్ఎస్పీ కాలవలో తేలింది. ఇప్పటికే అనుమానాస్పదంగా ఉన్న వారి ని విచారణ చేసినట్లు తెలిసింది.మరిన్ని వివరాలు తెలియాల్సింది. సీఐ ఎం రాజు ఆధ్వర్యంలో విచారణ సాగుతోంది.



## సమస్యలు పరిష్కరించాలి

- పారుపల్లి నాగేశ్వరరావు
- యూటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక






**టీ మీడియా, నవంబర్ 8, ముదిగొండ:** సుప్రీంకోర్టు ఉపాధ్యాయులందరూ సర్వీస్‌లో కొనసా గాలన్నా, పదోన్నతి పొందాలన్నా టెట్ తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాలని తీర్పు ఇచ్చిందని ఈ తీర్పు సీనియర్ ఉపాధ్యాయులకు ఆశనిపాతంలాగా మారిందని కావున సీనియర్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించే విధంగా విద్యా హక్కు చట్టానికి సవరణ చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం స్థానిక యుటిఎఫ్ భవన్ లో వాసం.రాంబాబు అధ్యక్షతన జరిగిన ముదిగొండ మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని యాజమాన్యాలలోని పాఠశాలల విద్యార్థుల, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అశాస్త్రీయమైన గురుకుల టైం టేబుల్ ను మార్చాలని ,గురుకుల, ఎయిడెడ్ ,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. తెలుగు ,హిందీ, పిఈటి పోస్టులు అభ్యర్థులు లేక ఖాళీగా మిగులుతున్నందున సర్వీస్ రూల్స్ సవరించి ఎస్జీటీలకు పదోన్నతులు కల్పించాలని కోరారు. ఖాళీగా ఉన్న ఎంఈఓ, డిప్యూటీ డిఈఓ ,డైట్ లెక్చరర్ పోస్టులకు పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పెండింగ్లో ఉంచిన ఐదు డీఏలను విడుదల చేయటంతో పాటు ఈకుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను చెల్లించాలని, తెలంగాణ రెండవ పిఆర్సి నివేదిక తెప్పించి, జూలై 2023 నుండి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని మేనేజ్మెంట్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు అందించి నాణ్యమైన వైద్యాన్ని ఇహెచ్ఎస్ పథకం ద్వారా అందించుటకు ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో ముందుగా టీఎస్ యుటిఎఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు శచేంద్రబాబు ఆవిష్కరించారు. ఈ మహాసభలో జిల్లా కార్యదర్శి పి.సురేష్, బి.రాందాస్, సుధాకర్, ప్రధానోపాధ్యాయులు శైలేంద్ర ,మండల నాయకులు జహీర్, సుధాకర్, కవిత, కిషన్, అనిల్, వేణు, జగదీష్, మధు,గురవయ్య, జ్యోతి పాల్గొన్నారు.